AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

ఓం శ్రీ సాయిరాం

VERY IMPORTANT.

శ్రీ సత్యసాయి సేవా సంస్థల అఖిల భారత అధ్యక్షుల వారి సర్క్యులర్ నెంబర్ 29 (కరోనా వైరస్ నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించటం):

ఆత్మీయ సాయి సోదర సోదరీ మణులకు ,
సాయిరాం.

ఈ విపత్కర పరిస్థితుల్లో కొరొనా వైరస్ బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన అత్యంత అవసరం.

ఒకవేళ తగినంత జాగ్రత్తలు తీసుకోకపోతే కరొనా వైరస్ విజృంభించి ఒకేసారి ఎక్కువమంది సమూహాలకు (community transfer) సోకే దురదృష్టకర దశలో ఉన్నాం.

అమాయకులైన, అతి సామాన్యంగా జీవించే కోట్లాది గ్రామీణ ప్రజానీకానికి ఈ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి , తమను తాము రక్షించుకునే విధానము గురించి తెలియ పరచవలసిన అవసరం ఉన్నది.
గ్రామీణ ప్రాంతంలో ఈ వైరస్ వ్యాప్తి చెందితే, పరిస్థితి ఎంత దుర్భరంగా ఉంటుందో కదా.

అందువలన, ప్రతి రాష్ట్రంలో వాయిస్ మెసేజ్ ద్వారా ఫోన్ లలో గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అర్ధమయ్యేలా ఈ క్రింద ఈయబడిన ముఖ్య విషయములను చేర వేయండి

1) సామాజిక దూరం పాటించడం చాలా ముఖ్యం

2) చేతులను సబ్బుతో మాటి మాటికి కడుక్కోవడం. ఒకరినొకరు తాకక పోవడం. తమ నోరు, ముక్కు, కన్ను తాకకుండా ఉండడం. సాధారణ

సాధారణంగా గ్రామీణులు ఉపయోగించే అంగ వస్త్రముతో ముఖము కప్పుకొనుట.

4) వేడి నీళ్లు తరుచూ త్రాగుట, వేడి నీటితో పుక్కలించుట

5) తుమ్మి నపుడు, దగ్గునపుడు ముఖము కప్పు కొనుట

6) అవసరమగు సంబధిత పోస్టర్లు పంపించి గ్రామీణులకు అవగాహన కల్పించటం

దీనిలో గుర్తు ఉంచుకోవలసిన అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే సంస్థ యొక్క ఏ సేవాదళ్ సభ్యుడు కూడా ఈ సేవ చేయుటకు ఇంటి నుండి అడుగు బయటకు వేయ వలసిన అవసరం లేదు.

గ్రామములో లేదా చిన్న పట్టణములో బాధ్యత తీసుకో గలిగిన ఒక వ్యక్తిని జిల్లా అధ్యక్షులు గుర్తించి వారితో ఫోన్ ద్వారా అనుసంధానం కలిగి ఉండి గ్రామీణులకు అవగాహన కలిగించు ఈ సేవ నిర్వహించ వలెను.
ఈ సేవ నిర్వహించుటకు రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ (విపత్తు నిర్వహణ బృందం)ఏర్పాటు చేయవలెను.

సంబంధించిన అఫీసియల్ పోస్టర్లు గ్రామీణ ప్రజలకు వారి భాషలో చెరవే యండి.
ఈ అవగాహనను గ్రామీణులకు చేర వేయు సేవలో గ్రామ పంచాయతీ సర్పంచ్ లేదా సభ్యులను తప్పక భాగ స్వాములను చేయండి (గ్రామములో వీరికి మంచి పట్టు ఉంటుంది కావున, వారిని కాదని సేవ నేరుగా చేయడం సరికాదు).
గ్రామములో మనకు తెలిసిన వ్యక్తిని మనము చేయు సేవను పంచాయతీ సభ్యులకు, గ్రామస్థులకు వివరించటానికి ఉపయోగించు కోవచ్చు.

ఇది చాలా ముఖ్యమైన సేవ. దేశ ప్రధాన మంత్రి మరియు కేంద్ర ఆరోగ్య శాఖ కూడా ఈ కొరోనా విపత్తు జాగ్రత్తల గురించి అందరికీ అవగాహన కల్పించు సేవలో పాలు పంచుకోమని కోరినారు.
మన భారతీయులు ఇప్పటికీ ఈ కరోనా మహమ్మారి విషయంలో పూర్తి శ్రద్ధ వహించడం లేదేమోనని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కరోనా మిగిలిన అన్ని వ్యాధుల లాంటిది కాదన్న విషయం ప్రజలు గుర్తుంచు కోవాలని విన్నవిస్తున్నారు.

ఈ కార్యక్రమం అన్ని రాష్ట్రాలలో/జిల్లాలలో వెంటనే ప్రారంభించండి. ఇప్పటి వరకు మన సంస్థ చేరుకోని గ్రామాలలో కూడా ఈ సేవ చేయండి.

టాస్క్ ఫోర్స్ (విపత్తు నిర్వహణ బృందం) ఏర్పాటు, మాతృ భాషలో సంబధిత పోస్టర్లు, అవగాహన కల్పించు ఇతర మెటీరియల్ సన్నద్ధం చేయు విషయం పై వెంటనే రిపోర్ట్ పంపించగలరు.

ముఖ్య గమనిక : ఈ అవగాహన కల్పించు సేవ చేయుటకు ఏ సేవాదళ్ సభ్యుడు కూడా గ్రామాలకు వెళ్ళ కూడదు. ఇంటిలోనే ఉంటూ ఫోన్ లేదా ఇతర మాధ్యమం ద్వారా ఈ సేవను నిర్వ హించవలెను. ఇళ్లు దాటి ఏ సభ్యుడు బయటకి వెళ్ళ రాదు.
గ్రామ పంచాయతీ సర్పంచ్ లేదా మనకు తెలిసిన వ్యక్తి ద్వారా వాయిస్

మెసేజ్ ను గ్రామీణులకు అందరికీ చెరవేయవచ్చు. తయారు చేసిన సంబధిత పోస్టర్లు వారి ద్వారా (ఫోన్ లో పంపించి) గ్రామములో అన్ని నోటీస్ బోర్డులో , గ్రామ్ ముఖ్య ప్రదేశములలో అంటించి అందరికీ అవగాహన కల్పించవచ్చు.

ప్రేమతో,
సదా సాయి సేవలో,
నిమీష్ పాండ్య,

అఖిల భారత అధ్యక్షులు.